




ప్రజాజ్యోతి

ఖమ్మం

సోమవారం 8-4-2024 పేజీలు : 6


## అటవీ జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డ ఆరుగురు

# వేటగాళ్లు

**వేటగాళ్ల నుండి బలమైన మారణ ఆయుధాలు స్వాధీనం**

**గన్ను, కత్తి, గొడ్డలి, బుల్లెట్, కారుతో పాటు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం**

**కేసు నమోదు చేసి కోర్టుకు తరలింపు**

**తల్లాడలో విలేకరుల సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**

**తల్లాడ, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** అటవీ జంతువులను వేటాడుతుండగా కొంతమంది వేటగాళ్ళను కాపు కాసి పట్టుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడలో డీఎఫ్ వో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తల్లాడ రేంజర్ పరిధిలోని చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు బీటు పరిధిలోని అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి కొంతమంది వేటగాళ్లు జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డారని వివరించారు. ఉన్నతాధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు బెండలపాడు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వచ్చారనే సమాచారంతో జిల్లా, తల్లాడ రేంజ్ పరిధిలో అధికారులు...

మిగతా 2లో...

## రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే





హైదరాబాద్: బీఆర్ఎస్ కు లోక్‌సభ ఎన్నికల ముందు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే ఆ పార్టీలోని కీలక నేతలంతా వరుసగా కాంగ్రెస్ లో చేరుతున్న సమయంలో గులాబీ పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇదే కోవలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా గులాబీ పార్టీ వీడుతున్నట్లు తెలుస్తోంది.నివారం నాడు తక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన జన జాతర సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వెంకట్రావుకు రాహుల్ గాంధీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత కొంతకాలంగా ఆయన పార్టీ మారుతున్నారని ప్రచారం జరిగింది.ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్లు వచ్చిన ఊహాగానాలను కొట్టేస్తూ వచ్చారు. కొన్ని రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డిని తెల్లం వెంకట్రావు కుటుంబ సమేతంగా కలిసిన విషయం తెలిసిందే. అప్పుడే ఆయన పార్టీ మారుతున్నారని ప్రచారం జరిగింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆయన పార్టీ మారలేక పోయారని సమాచారం. ఈరోజు తుక్కుగూడ సభ వేదికగా వెంకట్రావు కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో10కి 10 స్థానాలు కాంగ్రెస్ వశం అయ్యాయి.ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ వస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన మొదటగా కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత వెంటనే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వెంకట్రావును మంత్రి పొంగులేటి పంపిస్తేనే బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రచారం జరిగింది. ఈరోజు కాంగ్రెస్‌లో వెంకట్రావు చేరడంతో పొంగులేటి తన అనుచరుడిని మళ్లీ తన దగ్గరకు తీసుకొచ్చుకున్నట్లు అయింది. వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అరుణోదయ మెరిట్ స్కూల్‌లో

# ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్



**పెనుబల్లి, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం లోని విద్యాసంస్థలలో అగ్రస్థానంలో నిలిచిన అరుణోదయ మెరిట్ స్కూల్ నందు ఆదివారం ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ను కరస్పాండెంట్లు శ్రీను, శంకర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అందరినీ అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కరస్పాండెంట్ శంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేసినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ప్రతి ఒక్కరూ ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి వారి కళ్ళను ఆనందభాష్పాలతో నింపాలని అన్నారు. అనంతరం కరస్పాండెట్ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. గత సంవత్సరం 10 వ తరగతిలో 10కి 10 శాతం మార్కులు సాధించిన విద్యారులను అభినందించి వారి తల్లదండ్రులను ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సంయుక్తంగా మాట్లాడుతూ లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ శ్రీను, శంకర్, ప్రిన్సిపల్ వి.వి.వి ప్రసాద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీనిఓడిద్దాం -దేశాన్నిరక్షిద్దాం!

## ఆమ్ఆద్మీపార్టీ సామూహిక సత్యాగ్రహం లో వక్తల ఉద్ఘాటన





**ఖమ్మం,ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి** అప్రకటిత ఎమర్జెన్సీ నడుపుతున్న మోదీని ఓడించి, దేశాన్ని రక్షించాలని వివిధ పార్టీల నేతలు పిలుపునిచ్చారు.ఆదివారం ఆమ్ఆద్మీపార్టీ ఆద్వర్యంలో జాతీయ కమిటీ పిలుపు మేరకు కేజ్రీవాల్ అరెస్టు కు నిరసనగా స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్దగల ధర్ణాచౌక్ లో జరిగిన సాముహిక సత్యాగ్రహ దీక్షల లో పాల్గొని వివిధ పార్టీల నేతలు మోదీ నిరంకుశ పాలన పై ధ్వజ ముంచెత్తారు.సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రకటన రాగానే కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం , బిజేపి కుట్రపూరిత రాజకీయాలు కు నిదర్శనం అన్నారు.కేజ్రీవాల్ చరిస్మాకు బయపడే లిక్కర్ కుంభకోణం పేరుతో వెనక్కు తీసుకున్న పాలసీపై రాజకీయ కుట్రలు చేసి కేజ్రీవాల్ ను అక్రమం గా నిర్బంధం లో ఉంచారన్నారు.దేశానికి అప్రతిష్ట కూడగట్టి మోదీ ఇలాంటి అప్రజాస్వామిక విదానాలు అవలంబిస్తున్నాడని ఈ ఎన్ని కల్లో ఇండియా కూటమి ని ప్రజలు బలపర్చాలని కోరారు.కేజ్రీవాల్ ను వెంటనేవిడుదల చేసి తప్పు సరిదిద్దు కోవాలనిబిజేపిని హెచ్చరించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ ఆమ్ఆద్మీపార్టీ, కేజ్రీవాల్ ప్రతిష్ట ను దెబ్బతీయడానికే కేజ్రీవాల్ పై అక్రమ కేసు మోపారని అన్నారు.కేజ్రీవాల్ రాజకీయ ప్రత్యర్ధిగా రాజీలేని పోరాటం మోదీపై చేయబట్టే ఇండియా కూటమి తరపున స్టార్ క్యాంపెయిన్ చేయకుండా కేజ్రీవాల్ ను నిర్బందించారని విమర్శించారు.స్వతంత్ర ప్రతిపత్తి గల రాజ్యాంగ సంస్థల ను తమ అక్రమ వసూళ్ల కు రౌడీ గ్యాంగ్ గా వినియోగించుతున్నతీరు, ఎలెక్టోరల్ బాండ్ల వ్యవహారం చూస్తే దేశానికి ప్రమాదకరం అయిన సంకేతాలు కనబడుతున్నాయని అన్నారు .ప్రజలు పోరాటం ద్వారా నే నియంతలనుండి రాజ్యాంగం, సంస్థలు,చట్టాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మోదీ కేజ్రీవాల్ ను జైలులో పెట్టగలిగే ఆరే కాని ఆయన భావజాలం నుండి తప్పించుకోలేరని అన్నారు.కేజ్రీవాల్ విడుదల అయ్యే వరకు,మోదీనిగద్దెదించేవరకు తమపోరాటం కొనసాగుతోంది అన్నారు.తెలంగాణా జనం సమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ విదానాలు అప్రకటిత ఎమర్జెన్సీ ని తలపిస్తున్నాయని అన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు సంఘటితమై ప్రజాస్వామ్య రక్షణకై ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు.. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమి ని బలోపేతం చేసి మోదీ నిరంకుశ పాలన అంతం చేయాలని అన్నారు.కేజ్రీవాల్ అరెస్టు అక్రమమని,ఆయన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సామూహిక సత్యాగ్రహం దీక్షల్లో ఆమ్ఆద్మీపార్టీ జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు,ప్రదాన కార్యదర్శి గంధం పుల్లయ్య, ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, కొత్తగూడెం - భద్రాద్రి జిల్లా కన్వీనర్ చరపా పాపారావు దొర, నాగేంద్ర బాబు, సంగమేశ్వర ప్రసాద్ తదితరులు ఆప్ దీక్షలలో ప్రసంగించారు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్రశ్రీకాంత్,టిజేయస్ జిల్లా ప్రదానం కార్యదర్శి యస్కే సర్ధార్, సిపిఐ నాయకులు మేకల శ్రీనివాస్ రావు,కార్మిక నాయకులు మందావెంకటేశ్వర్లు తదితరులు శిబిరం లో పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు.బిఆర్యస్ నేత నామ నాగేశ్వరరావు పోన్ ద్వారా నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించారు.దీక్షలో పాల్గొన్న వాలెంటీర్లు" రఘుపతి రాఘవ రాజారాం,పతిత పావన సీతారాం!సబ్కోసమ్మతి దేబగువాన్, ఈశ్వర్ అల్లాతేరేనాం"అంటూ చప్పట్లతో దీక్ష కొనసాగించారు.

## ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** స్థానిక ఐఎంఏ హాల్ నందు జిల్లా పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మార్కండేయునికి, కొండ లక్షమ బాపూజీ చిత్ర పాఠానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సమావేశంలో సంఘ ప్రముఖులు పాల్గొని సంఘం ఎదుగుదల, సంఘం కి కావలసిన వనరులు సేవ కార్యక్రమాలు గురించి వివరించారు.ఈసందర్భంగా వేలిగేటి చంద్ర మోహన్ మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం సంఘం ఏర్పాటు చేసినము,మన సంఘం లో సొసైటీ లు ఏర్పాటు చేశాము. వారికి కావలసిన వనరులు ఇప్పించాము, మూడి సరుకు కొని వ్యాపారం చేసుకునేవారన్నారు.మద్దులపల్లి లో చేనేత కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇప్పించము. అప్పట్లో మన సంఘం కి 750 గజాల స్థలంలో మిని ఫంక్షన్ హాల్ కట్టించము.ఇలా సంఘ ప్రజలకి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాము. కానీ ఇప్పుడు వచ్చిన సంఘం నాయకులు సంఘం ను రాజకీయాలకు వేదికగా మార్చారు.అలా మన కులన్ని రాజకీయం కోసం వాడుకుం టు న్నారు. కా బ్బట్టి ఇప్పటికైనా మనం కళ్లు తెరవాలి, మళ్ళీ కొత్త కమిటీలు వేసుకొని మాన సంఘం ని అభివృద్ధి చేయాలని వారు కోరారు.అనంతరం నూతనజిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గా వెలిగేటి చంద్ర మోహన్ అధ్యక్షులుగా జెల్ల లక్ష్మినారాయణ,ప్రధాన కార్యదర్శిగా జెల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు, అనషి రాధాకృష్ణ, గోవర్ధన్, సహాయ కార్యదర్శులు, కోశాధికారి గజేంద్రుల నాగేశ్వరావు మహిళా విభాగం ఉదారి పద్మ, జింజిరాల వియశాంతి, యువజన సంఘ సభ్యులు ఎన్నుకొన్నారు,ఈ సందర్బంగా 34వ డివిజన్ కి చెందిన పేద పద్మశాలి కుటుంబం సామల లక్ష్మి బిక్షం దంపతులకు వైద్య ఖర్చుల నిమిత్తం 13000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్రమంలో ప్రముఖ శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర భిక్షం, రుద్ర ప్రదీప్, గజేంద్రుల నాగేశ్వరావు, ఉదరు ఫణి తేజ, పిల్లలమర్రి వెంకట్, రాష్ట్ర నాయకులు గుంటి నగేష్, కిరణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు చెక్ డ్యామ్ వాటర్ లెవెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి :**
ఖమ్మం అర్బన్ మండలం (కార్పొరేషన్) దానవాయిగూడెం మున్నేరు చెక్ డ్యామ్ వాటర్ లెవెల్ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. ఆదివారం సాయంత్రం కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెం ఫిల్టర్ బెండ్లను, వాటర్ లెవెల్ ను పరిశీలించి అధికారులకు, ఇంజనీర్ లకు తగు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింహారావు, ఇ ఇ మంగళపూడి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇ. ఇ. రంజిత్, మిషన్ భగీరథ ఇ ఇ వాణిశ్రీ, అర్బన్ తాసిల్దార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డ ఆరుగురు వేటగాళ్లు

**వేటగాళ్ల నుండి బలమైన మారణ ఆయుధాలు స్వాధీనం**

**గన్ను, కత్తి, గొడ్డలి, బుల్లెట్, కారుతో పాటు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం**

**కేసు నమోదు చేసి కోర్టుకు తరలింపు**

**తల్లాడలో విలేకరుల సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**



తల్లాడ, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి న్యూస్): అటవీ జంతువులను వేటాడుతుండగా కొంతమంది వేటగాళ్ళను కాపు కాసి పట్టుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్ద్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడలో డీఎఫ్ వో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తల్లాడ రేంజర్ పరిధిలోని చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు బీటు పరిధిలోని అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి కొంతమంది వేటగాళ్లు జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డారని వివరించారు. ఉన్నతాధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు బెండలపాడు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వచ్చారనే సమాచారంతో జిల్లా, తల్లాడ రేంజ్ పరిధిలో అధికారులు ఆ వేటగాళ్ళ కోసం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆంధ్రకు చెందిన హైదరాబాద్ లో ఉంటున్న నలుగురు వేటగాళ్లతోపాటు మరో ఇద్దరు స్థానికులను అరెస్టు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పుష్పాల సుగ్రీవు, వెంకట శ్రీకాంత్, బొడ్డన నారాయణరావు, తినురం విజయ్ నాగరాజు తో పాటు స్థానికులు దేరంగుల మిథున్ కుమార్, బొర్రా సురేష్ లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి గన్ను, కత్తి, మల్టిపుల్ గొడ్డలి, బుల్లెట్, కారు, ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ అటవీ ప్రాంతంలో జింకలు, చిరుత పులి తదితర అటవీ జంతువులు ఉంటాయని, వాటిని వేటాడేందుకు వచ్చినట్లు తెలిపారు. వీరికి మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. వేటగాళ్లు వస్తున్నారనే సమాచారంతో శని, ఆదివారాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ చేయటం జరుగుతుందని తెలిపారు. లోకల్ గా ఉండే వారు కాకుండా హైదరాబాదు నుండి వేటగాళ్లు వస్తున్నారని వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అటవీ జంతువులను వేటాడితే కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఈ అటవీ ప్రాంతంలో నిరంతరం గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, ఎవరూ కూడా వన్యప్రాణులను వేటాడవద్దని సూచించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి రేంజర్ లావణ్య, డిఆర్ఓ కెవి రామారావు, తల్లాడ రేంజ్ పరిధిలోని అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల మధ్య ఘర్షణ

**8 మందికి తీవ్ర గాయాలు**

**లావాదేవీల విషయంలో పరస్పరం రాళ్ళు, కర్రలతో దాడులు.**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి :**




మత్స్యకారుల మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ముద్దుల చెరువు పై లావాదేవీల విషయంలో ఇరువర్గాల మత్స్యకారులు ఘర్షణకు దిగారు. గతంలో మత్యుకార సొసైటీ అధ్యక్షుడి గా ఉన్న మండలి ఎల్లయ్య వ్యక్తిని గత లావాదేవీలు అడగ్గా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి కర్రలు, రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో లో తవడ బోయిన మల్సూరు, తవడబోయిన కృష్ణ, తవడపోయిన గోపయ్య, తవడ బోయిన ఆగయ్య, తవడబోయిన సైదులు, మండలి ఎల్లయ్య, మండలి గోపాల్, మండలి వెంకన్న, గణేష్,అనువారికి 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన వారిని 108 వాహనంలో లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మద్దుల చెరువులో గత నాలుగు సంవత్సరాలుగా ఇరు వర్గాల మధ్య లావాదేవీల విషయంలో ఘర్షణ జరుగుతుందని, అందువల్ల ఆ చెరువులో చేపలు పట్టక మూడు సంవత్సరాల కు పైగా అవుతుందని కాకరవాయి గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఈ చెరువుపై పూర్తిగా హక్కులు ఆ ఊరి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉంటే ఏటువంటి ఘర్షణలకు తావుండదని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నడిపితే కఠిన చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మాలతి**

**- నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న మయూరి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రికి షోకాజ్ నోటీసులు**



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) :** నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి హెచ్చరించారు. ఖమ్మం పట్టణంలోని మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి సైదులు, సిబ్బందితో కలిసి ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రిలో ఆలోపతిక చట్ట నిబంధనలు పాటించకుండా, ఆపరేషన్ థియేటర్ నందు ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజెస్ ఉంచటం, అన్ని స్పెషలటీస్ కు ఒక్కటే ఆపరేషన్ థియేటర్ ఉండటం, వెయిటింగ్ రూమ్ లేకపోవటం, స్త్రీ, పురుషులకు విడిగా టాయిలెట్ సౌకర్యం లేకపోవటం, స్టీరిలైసేషన్ బయట ఉండటం, వ్యాధులు శోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపో వడం, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా వ్రాయకపోవట, ఎంటీపి పర్మిషన్ లేకపోయినా అబార్షన్లు జరుగుతుండడం, ఈఎస్ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషాలిటీ సర్వీస్ ల బోర్డు డిస్ప్లే ఉంచకపో వడం గుర్తించారు. ఆసుపత్రి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతు న్నట్లు గుర్తించి ఆపరేషన్ థియేటర్ ను సీస్ చేసి, పై విషయాలకు వివరణ ఇవ్వాలని షో కాజ్ నోటీసు జారీ చేశారు. అల్లోపతి చట్టం నిబంధనలు పాటించక ఆసుపత్రి ని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సాంబశివారెడ్డి, ఉపేందర్, నజీర్ పాల్గొన్నారు.



## ఖమ్మం నగర కార్పొరేషన్‌లో స్థానిక 28, 29 వ డివిజన్ల ఉమ్మడి మాదిగ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఖమ్మం ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి**

స్థానిక ప్రకాష్ నగర్ నందు ఎన్నో సంవత్సరాల ఆనవాయితీగా వస్తున్న మాదిగ సంఘం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల వెంకన్న ఖమ్మం నగర సీనియర్ మాదిగ సంఘం సభ్యులు కొల్లి విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన కులం గా మూడో స్థానంలో ఉన్నటువంటి మాదిగ లు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న సంఘం విషయం వచ్చిన తరుణంలో అందరూ ఒకటే మాట మీద నిలబడుతూ సంఘం కట్టుబాటుకి పనిచేస్తూ ఏకతాటి మీదకు రావటం చాలా హర్షించదగ్గ విషయం అని కొనియాడారు . రాబోయే రోజుల్లో ఈ కమిటీ ద్వారా స్థానిక మాదిగ కుటుంబాలలో జరుగుతున్న ఇబ్బందులు , సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంఘం అభివృద్ధి కొరకు కుటుంబాల అవసరాలు తీర్చుట కొరకు కమిటీ అంతా అనుక్షణం అందుబాటులో ఉండాలని తెలియపరిచారు . నూతన కమిటీ అధ్యక్షులుగా మానుకొండ ఉపేందర్ , ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి పల్లెల శ్రీను , జాయింట్ సెక్రెటరీగా మాతంగి అనిల్ కుమార్ , కోశాధికారిగా మేకల శ్రీనివాస్ , సంఘం గౌరవ అధ్యక్షులుగా కొల్లి విద్యాసాగర్ రావు , సంఘం గౌరవ సలహాదారులుగా గుండెపోగు చిరంజీవి , కొల్లి యేసు కమిటీ సభ్యులుగా కొల్లి ఉమా మహేష్ , కొంద్రు చైతన్య , చిర్రా వెంకన్న, వడ్లమూడి సందీప్ , ఏపూరి కృష్ణ , కిన్నెర రాము, గుద్దేటి మధు, పోలే పోగు శ్యాము, నారాపొంగు అశోక్ తదితరులతో కూడిన కమిటీని డివిజన్ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాన కొండ ఉపేందర్ మాట్లాడుతూ నా మీద ఉంచిన నమ్మకాన్ని వ్యర్థప రచకుండా సంఘం కట్టుబాటులకు కొనసాగుతూ అన్ని విధాల ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ మాదిగ సంఘాన్ని అగ్ర భాగాన ఉంచుతాను అని తెలియపరిచారు.అలాగే స్థానిక సమస్యలు ఎటు వంటి ఉన్న నా వంతుగా నేను మరియు నాతో కమిటీ సభ్యుల ఒదరూ తప్పకుండా పాల్గొని అక్కడ సమస్యలు పరిష్కరించి . ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ అయినటువంటి మాదిగ సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణం కొరకు పాటుపడతామని తెలియపరిచారు.

## నడక సాధకుల మానవతా హృదయం మరపురానిది

**- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం**

**- పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు**



**ఖమ్మం, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):**నడక సాధకుల మానవతా హృదయం మరపురానిదని వాకర్స్ ఇంటర్నెషనల్ 303 వరంగల్ జిల్లా గవర్నర్ ఎల్లా గౌడ్, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాకం శ్యామ్ బాబులు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా వ్యాధి గల చిన్నారుల కోసం 50 మంది నడక సాధకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన వాకర్స్ ఇంటర్నెషనల్ 303 వరంగల్ జిల్లా గవర్నర్ ఎల్లా గౌడ్ మాట్లాడుతూ... ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకుల మానవతా హృదయం మరపురానిదని, వారు చేస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు.

**"రక్తదానం ప్రాణదానం"**

20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కిస్తేనే మరో 20 రోజులపాటు జీవించే నిరుపేద తలసేమియా చిన్నారులకోసం, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ సభ్యులు సంకల్ప ఫౌండేషన్ కు వయసుతో సంభంధం లేకుండా 50 మంది నడక సాధకులు రక్తదానం గావించారు. ఈ సందర్భంగా సీనియర్ వాకర్ డాక్టర్ సీతయ్య రక్తదానం పట్ల అవగాహన కలిగించారు. అనంతరం అధిక సంఖ్యలో పురుషులు, స్త్రీలు, యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, కొండమీద వెంకట్, సంకల్ప సభ్యులు అనిత, రవిలతో పాటుగా వాకర్స్ డిప్యూటీ గవర్నర్లు దామోదర్ రెడ్డి, పూర్ణచ్చందర్, కుమారస్వామి, భారతి, రామనాధం, శైలంద్ర, విజయ్ కుమార్, నర్సింహారావు, రవి, వెంకట్ బాబు, మాధవి, పద్మ, రాణి, హేమలత, మంగ, రమ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదానం శిబిరం విజయవంతం

**రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన చిన్నారి పాపగంటి అక్షర**



**వైరా, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధు విద్యాలయం విద్యార్థిని పాపగంటి అక్షర రిబ్బన్ కట్ చేసి రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళలతో సహా మొత్తం 30 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. ఎండాకాలం సీజన్ లో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, జి.వి.రామన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణా కుమారి, పులి కృష్ణార్జునరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, సూతకాని ప్రేమ్ చంద్, పాపగంటి శృతి, పాపగంటి వేంకటేష్, ముగ్గు సందీప్, ఈలప్రోలు ప్రశాంత్, దొబ్బల సురేష్, సురబి వాసు, దేవరకొండ రఘురామ్, కమల్, అయ్యప్ప, మాగంటి సునీల్, వెల్పుల మారుతిరావు, శివకోటి విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో ప్రవేట్ ఆసుపత్రిపై యువకుల దాడి

**స్థానికుల రంగప్రవేశంతో యువకులు పరారు**



బోనకల్, ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి: గంజాయి మత్తులో ఓ ప్రవేట్ ఆసుపత్రిపై యాజమాన్యం, సిబ్బందిపై దాడి చేసి ఆరుగురు యువకులు పరారైన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ప్రశాంత్ అనే యువకుడిని తలకు స్వల్ప గాయమై మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పటల్కు ప్రథమ చికిత్సకు తీసుకువచ్చారు. మేఘ శ్రీ హాస్పటల్ జనరల్ వైద్యులు పరిశీలించి గాయమైన చోట కుట్లు వేయాల్సి ఉంటుందని, అనంతరం సిటి స్కాన్ చేపించాలని వైద్యులు సూచించారు. అప్పటికే మత్తులో ఉన్న యువకులు పౌరుష పదజాలంతో కట్లు మాత్రమే కట్టాలని కోరారు. సిబ్బంది అంగీకరించి గాయాన్ని శుభ్రపరిచి కట్టు కట్టడానికి ప్రయత్నిస్తుంటే ఒక్కసారిగా సిబ్బంది తోసి సరిగ్గా కట్టుకట్టడం లేదని, దుర్భాషలాడారు. దీంతో వైద్యులు, సిబ్బంది వైద్యం చేయబోమని మీకు నచ్చిన ఆసుపత్రి వెళ్లాలని సూచించారు. దీంతో కోప్రోదిక్తులై గంజాయి మత్తులో ఉన్న యువకులు ఆసుపత్రిలోని వస్తువులను ధ్వంసం చేశారు. స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఫోన్ ద్వారా వీడియో, ఫోటోస్ ని తీయడానికి ప్రయత్నిస్తుంటే ఫోన్ లాక్కొని దాడి చేసి, దుర్భాషలాడి, ఎప్పటికైనా మిమ్మల్లి చంపుతామని పారిపోవడానికి ప్రయత్నించారు. మరొక ఫోన్ ద్వారా ఫోటోలను తీస్తుంటే సిబ్బందిపై దాడిచేస్తు చేసి మెలవేసి రోడ్డుపై లాక్కెళ్లి ఫోన్ను లాక్కొవడానికి ప్రయత్నించారు. ఇంతలో చుట్టుపక్కల నుండి వస్తున్న జనాన్ని చూసి ద్విచక్రవాహనాలపై పారిపోయారు. గతంలో మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో గంజాయి మత్తులో రాజకీయ నాయకులపై, పాత్రికేయులపై వాగ్వాదానికి దిగిన సంఘటన మరువకముందే మరొక సంఘటన జరగడం బాధకరమని, యువత గంజాయి మత్తులో సహనాన్ని కోల్పోయి దాడులకు దిగడం అమానుషమని, ఇప్పటికైనా జిల్లా అధికారులు గంజాయి బానిసై దాడులకు దిగేవారిని గుర్తించి కట్టిన చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

# నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు.ఎంత సంపాదించినా ఆరోగ్యం సహకరించకుంటే అదంతా వేస్ట్. ఆరోగ్యానికున్న ప్రాధాన్యత అలాంటిది**

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి**

ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఈ ఐదు అలవాట్లతో ఆరోగ్యంగా ఉండండి:

1. పౌష్టికాహారం, వేళకు భోజనం. 2. నిత్యం నీళ్లు తాగండి. 3. వ్యాయామం చేయండి.4. తగిన నిద్ర అవసరం. 5. ఒత్తిడి దూరం చేసుకోండి. ప్రతి రోజు నిద్ర లేచిన దగ్గర నుంచి ఉరుకులు పరుగులమయంతో కూడుకున్న ఈ జీవితంలో ఆరోగ్యం గురించి పట్టించుకునే తీరిక నేట ప్రజలకు కొరవడింది. నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం కోసం ఇరవై సూత్రాలను తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

**"నో యాక్షన్ టు డే.... నో క్యూర్ టుమారో - నేటి అచేతనం ....రేపటి అస్వస్థత"**

1. ఉదయం నిద్ర లేవగానే పరకడుపున రెండు-మూడు గ్లాసుల నీటిని సేవించండి.
2. ప్రతి రోజు కనీసం పదిహేను నిమిషాలపాటు యోగాసనాలు లేదా వ్యాయామం చేయండి.
3. ఉసిరి లేదా త్రిఫలాతో కూడుకున్న నీటిని సేవించండి.
4. వారానికి ఓ రోజు ఉపవాసం ఉండేందుకు ప్రయత్నించండి. ఉపవాసం ఉన్న రోజులో కేవలం నీటిని లేదా పండ్లను మాత్రమే సేవించండి.5. టీ, కాఫీ, పొగాకు, ధూమపానం, మద్యపానం, గుట్కా తదితరాలను సేవించకండి.6. ఉదయాత్పూర్వమే నిద్ర లేచేందుకు ప్రయత్నించండి.
7. మీరు తీసుకునే భోజనంలో పులుపు, మిర్చి-మసాలాలు, చక్కెర, వేపుడు పదార్థాలను దూరంగా ఉంచండి.
8. భోజనం చేసే సమయంలో మౌనంగా భుజించండి.
9. భోజనంలో సలాడ్, ఋతువులననుసరించి పండ్లు తప్పనిసరిగా తీసుకోండి.10. మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులుండేలా చూసుకోండి.
11. మొలకెత్తిన గింజలు తరచూ తీసుకునేందుకు ప్రయత్నించండి.
12. ప్రతి రోజు క్రమం తప్పకుండా స్నానం చేయండి. దీంతో శరీరం శుభ్రమవ్వడమే కాకుండా ఆరోగ్యంగానూ ఉంటారు.
13. ఉదయం మీరు తీసుకునే అల్పాహారం తేలికపాటిదై ఉండాలి. త్వరగా జీర్ణమయ్యేదిగా ఉంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.
14. నిద్రకు కృత్రిమమైన సాధనాలను ఉపయోగించకండి.
15. మిగిలిపోయిన లేదా పాచిపోయిన ఆహారాన్ని తీసుకోకండి, దీంతో ఆకలి తీరడం మాట అలావుంచితే అనారోగ్యంపాలవ్వడం ఖాయం.
16. పండ్లు తీసుకునేటప్పుడు అవి తాజాగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి మరీ తీసుకుంటే మంచిది. ఎక్కువరోజులు నిల్వవుంచిన పండ్లను తీసుకోకూడదు.
17 ఉదయం-రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా దంతావధానం చేయాలి.
18. సమయానుసారం భోజనం చేయాలి, రాత్రి ఆలస్యంగా భోజనం చేయకండి.
19. అలాగే రాత్రి ఎక్కువసేపు మేలుకోకండి. దీంతో ఆరోగ్యం పాడవ్వడమే కాకుండా ఉదయం ఆలస్యంగా నిద్రలేచే అవకాశాలు ఎక్కువ. పైగా మరుసటిన రోజు చేయాల్సిన పనులు ఆలస్యంగానే ప్రారంభమౌతాయి.20. మానసికంగా ఒత్తిడి పెరిగితే పలు జబ్బులకు ఆహ్వానం పలికినట్లౌతుంది. దీంతో ఒత్తిడిగా అనిపించినప్పుడు మీకిష్టమైన సంగీతం లేదా పుస్తకపఠనం చేస్తే చాలా మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.-వేసవిలో అతి త్వరగా స్పాయిల్ అయ్యే ఆహారాలేంటో తెలుసుకుందాం... 1. పాలు: 2. బటర్: 3. రోటీస్: 4. దాల్ 5. వాటర్ మెలోన్: 6. కోకనట్ క్రీలు: 7. చట్నీలు:8. నీటిశాతం ఎక్కువగా ఉండే కూరగాయలు: (టమోటో, గార్డ్స్, గుమ్మడి, ఆరెంజ్ వంటివి)9. పెరుగు: 10. పాస్టీస్: (క్రీమ్ అధికంగా ఉండటం వల్ల) 11. చికెన్: 12. బంగారు, వెండి నాణేల కంటే ఆరోగ్యమే మనకు నిజమైన సంపద.

## విద్యుత్ షాక్‌తో సుతారి కూలీ మృతి

**మధిర ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి**



విద్యుత్ షాక్ తో దినసరి కూలీ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన కాకర్ల తిరుపతిరావు(28) అనే వ్యక్తి మధిరలో ఒక అపార్ట్మెంట్ నిర్మాణంలో సుతారి కూలీగా పనిచేస్తున్న సమయంలో ఇసుకను ఎలక్ట్రానిక్ జల్లెడతో జల్లెడపోస్తుండగా పొరపాటున కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. అతడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో ఆ కుటుంబానికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంతంలో కుటుంబ సభ్యులు మృతదేహంతో నడిరోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన గాదే వరుణ్ కుమార్

**జిల్లా కమిటీ సభ్యుడుగా ఎన్నికైన గాదే వరుణ్ కు పలువురు అభినందనలు**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి :**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు గా తిరుమలాయపాలెం మండలానికి చెందిన గాదే వరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 46 వ జిల్లా మహాసభలు ఏప్రిల్ 5 న ఖమ్మం పట్టణంలో మంచి కంటి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరగడం జరిగింది. ఈ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. దీనిలో భాగంగా తిరుమలాయపాలెం నుంచి గాదె వరుణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన గాదే వరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ లో పనిచేయడం వల్ల అనేక విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, సమాజం పట్ల అవగాహన కుటుంబం పట్ల అవగాహన పెరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు. చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదం ఎస్ఎఫ్ఐ లో బాగా నచ్చినట్లు ఈ సందర్భంగా వరుణ్ కుమార్ చెప్పారు. అధ్యయనం పోరాటం నినాదం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని సందర్భంగా అన్నారు. భవిష్యత్తులో తిరుమలాయపాలెం మండలంలో మరింత ఎస్ఎఫ్ఐ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గాదే వరుణ్ కుమార్ మాట్లాడుతూ అభినందనలు తెలియజేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కొమ్ము శీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం డివైఎఫ్ఐ ఐద్వా కెవిపిఎస్ నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పాలేరు నియోజకవర్గంలో పలు ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం లోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గువ్వలగూడెం గ్రామంలో వి. అప్పారావు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో గుర్రాలపాడులో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఎదులాపురం గ్రామంలోని మోసే బెతస్థ స్వస్థత మహాసభలకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఓనీల అలంకరణ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తల్లాడ, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన శనక్కాయల నరసింహా రావు కూతురు ఓణీల అలంకరణ వేడుక కార్యక్రమం ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు(కేవీ), గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, పొన్నం కృష్ణయ్య, సూదా నరసింహారావు, గోవిందు శ్రీనివాసరావు,ట్రాక్టర్, గోవిందు నరసింహారావు, బడ్డీ వెంకటయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకూబ్ పాషా, పులి నరేష్, స్థానికులు పాల్గొన్నారు.